# మధు మురళి నూదవోయి మాధవా

మధు మురళి నూదవోయి మాధవా

నీ అధర పల్లవము కంది పోవునా

యిలా అలిగిన నా మనసు తీరునా

మధు మురళి నూదవోయి మాధవా

తలపే తీరని భావాల కోవెలా

వలపే తీయని రాగాలా కోయిలా

నాలో వసంతాలా వయ్యారి యీ ఊయల

యేలర గోపాల చాలుర కలికి తనమికా

పరువాల సీమలో ప్రేమలో

యీ యేడు లోకముల కాంతి నిండగా

సుధా పదములు నా తనువు నిండగా

మధు మురళి నూదవోయి||

యమునా తీరపు అందాల మేడలో

నడిచే దారిని బంగారు నీడలో

వీణా నినాదాలు కెమ్మోవిపయి రాలగా

యేలరా గోపాలా చాలుర కలికి తనమికా

బిగి కౌగిలీయరా వేగమే

యీ పారిజాతముల నీడ హాయిగా

మనోరధమున రేపవలు నిండగా

మధు మురళి నూదవోయి మాధవా

నీ అధర పల్లవము కంది పోవునా

యిలా అలిగిన నా మనసు తీరునా

మధు మురళి నూదవోయి మాధవా

Keywords: lalita sangItam, lalita sangIta pATalu, SrImati saraswati, All India Radio Yuva vANi kAryakrama prasAramulu, lalita sangeetam, madhu muraLi, mAdhavA, pArijAtamula nIDa, manOratham, gOpAlA, kaliki tanam, rEpavalu, adhara pallavamu, sudhA padamulu